తెలుగు వాళ్ళ తగాదాను తెలుగువాళ్ళే ఎలా తీర్చుకున్నారు?

కె.వి.వి. సత్యనారాయణ రాజు కథ

# చక్రభ్రమణం

ఆరోజు పోస్ట్‌లో వచ్చిన ఎప్పాయింట్‌మెంట్ ఆర్డర్ చూసుకుని కళ్యాణ్ ఎంతగా మురిసి పోయాడో చెప్పేందుకు కాగితం, కలం చాలవు. ఆ ప్రొసీడింగ్స్ క్రింద ఉన్న సంతకాన్ని చూడగానే అర్థమైందతడికి — తనకా ఉద్యోగం ఎలా వచ్చుంటుందో.

చాలా సంతకాలు చదివేటంత విశదంగా ఉండవు. కానీ ఆ సంతకం మాత్రం కొత్తగా ఇంగ్లీషు అక్షరాలు నేర్చుకున్న వాడు కూడా ఏ మాత్రమూ శ్రమ పడకుండా చదవ గలిగేటంత లెజిబుల్‌గా వుంది.

'టి. అప్పారావు' అనే పేరు మరోసారి చదువుకొని — 'ఎంతైనా తెలుగువాడు తెలుగువాడే!''నని మనసులోనే ఆ సంతకందారు నభినందించాడు కళ్యాణ్.

ఆరు నెలల క్రితం ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యాడతడు. అతడప్లై చేసిన ఆ సంస్థ హెడ్డాఫీసు ఆంధ్రదేశంలోనే ఉన్నా, ఎన్నడూ ఇతర రాష్ట్రాల వాళ్ళే ఆ సంస్థ కధిపతులుగా ఉంటూ వచ్చారు.

కానీ రెండు సంవత్సరాల క్రితం ఓ తెలుగు వ్యక్తి ఆ సంస్థ కధినేతగా నియమితుడయ్యాడు. అతడి టెర్మ్ మరో మూడు సంవత్సరాలుంది.

అప్పారావనబడే ఆ పదహారణాల ఆంధ్రుడు కనీసం నెలకు పదహారు మంది చొప్పున గత రెండేళ్ళుగా — ఇరవై నాలుగూ ఇంటూ పదహారూ, ఈజీక్వల్‌టూ మూడు వందల ఎనభై




నాలుగు మంది తెలుగు వాళ్ళని
సంస్థలో చేర్చాడు.
ఓ తెలుగువాడు తాము పని చేసే సంస్థ
కధిపతిగా నియమితుడయ్యాడని తెలిసి –

తమ దగ్గర
బంధువుల్ని సంస్థలో చేర్పించుదామనుకున్న
ఇతర రాష్ట్రాల వాళ్ళు – మరో అయిదేళ్ళ వ
రకూ తమకా

అవకాశం లేనందుకు తీవ్రంగా బాధపడి, చేసేది లేక మౌనంగా రోజులు వెళ్ళదీయడం అలవాటు చేసుకున్నారు.

కానీ అంతో ఇంతో పలుకుబడి ఉన్నవాళ్ళు మాత్రం అప్పారావు నాసేటు మంచి కదిపే ప్రయత్నాలు చేయడం మానలేదు. తను చేసే పనివల్ల చిక్కులెదుర్కొనే వలసి వస్తుందనే విషయాన్ని అప్పారావు గ్రహించకపోలేదు. అలా గ్రహించడం వల్లనే, చిక్కులే మూలమంచి ఎవరి ద్వారా తలెత్తుతున్నాయో ముందుగా గమనించి మొదట్లోనే కర్కశంగా త్రుంచివేయడానికతడు నడుంకట్టాడు.

తత్ఫలితంగా కొంతమంది సస్పెండ్ కావడం, చాలామంది నీళ్ళూ, పాలూ దొరకని ప్రదేశాలకు ట్రాన్స్ఫర్ కావడమూ జరిగింది అతడు ఛార్జి తీసుకున్న రెండు మూడు నెలల్లోనూ.

ఎన్నికల సమయంలోనూ, బహిరంగ సభలు జరిపే ముందూ, అనుమానం ఉన్నవాళ్ళనెలా కటకటాల వెనక్కు తోస్తారో అలాగే తన ఉనికికి ప్రమాదం కలిగిస్తారనే అనుమానమున్న వ్యక్తుల నాపరినరాల్లో లేకుండా చేశాడు అప్పారావు.

త్రాచును బుట్టలో పెట్టినంత మాత్రాన ప్రమాదం సమసిపోయినట్టు కాదని, దాని కోరలు పీకేటంత వరకూ ప్రమాదం ఇంకా పొంచివున్నట్టేనని అతడికి తెలుసు.

ఎవరి పర్మిషనూ తీసుకోనవసరం లేకుండా తను పట్టుకున్న పాముకు కోరలు పీకే స్వాతంత్ర్యం పాములు పట్టేవాడి కుంటుంది. కానీ అప్పారావు అధికారం పాముల్ని పట్టుకొని బుట్టల్లో పెట్టడం వరకే పరిమితం. వాటి కోరలు పీకేటంత స్వాతంత్ర్యం అతడికివ్వబడలేదు.

తెలుగువాడైతే చాలు, వాడు పరమ చవటైనా ఫర్వాలేదనే నిశ్చయానికి అప్పారావు రావడం వల్లనే ఎంతోమంది చవటలతోపాటు కళ్యాణ్‌కూ ఆ సంస్థలో ఉద్యోగం వచ్చింది.

కళ్యాణ్ ఆ సంస్థలో చేరిన కొంత కాలానికి అతడి భార్య కూడా అప్పారావు దయవల్ల అదే సంస్థలో చేరింది.

ఆగర్భ శ్రీమంతుడిగా పుట్టిన వ్యక్తి ఎక్కువ మొత్తంలో హఠాత్తుగా డబ్బును చూస్తే వెర్రెక్కిపోదు. కానీ మధ్య తరగతి వాడికి లాటరీలో పది లక్షలొస్తే అతడి ప్రవర్తనే అనూహ్యమైన మార్పు వస్తుంది. ధనమంత్రపు సెరి ప్రభావం అది!

తన సామర్థ్యం వలన ఉద్యోగం సంపాదించు కున్న వాడికి దాని విలువేమిటో తెలుస్తుంది. ఆ విలువతడికి అణకువను, నిజాయితీని నేర్పుతుంది. అడ్డదారిలో పదవి సంపాదించిన వాడికీ, కొబ్బరి కాయ చేత్తో పట్టుకున్న కోతికీ పెద్దగా తేడా ఏమీ ఉండదు.

అప్పారావ్ అప్పాయింట్ చేసిన వానర మూకలో కొన్ని పేచీ కోరు కోతులున్నాయి.

శాంతి — అని పేరు పెట్టుకున్నందుకైనా శాంతంగా ఏనాడూ ప్రవర్తించ లేదు కళ్యాణ్ భార్య.

శాంతికీ, అరుణకూ ఓ రోజు తగాదా వచ్చింది. ఆ తగాదా పని విషయంలో వచ్చుంటే కొన్ని పెండింగ్ వర్క్స్ అయినా జరిగుండే వేమో? కానీ తాము కట్టుకున్న చీరల్లో ఎవరి దెక్కువ విలువైందనే విషయం మీద సరదాగా ప్రారంభమైన ఆ చర్చ చిలికి చిలికి ఆ హెడ్డాఫీసు పునాదుల్నే కదిపేటంత వరకూ వెళ్ళింది.

తత్ఫలితంగా శాంతికీ, అరుణకూ గాక, వారి భర్తలైన కళ్యాణ్, రాజేష్‌లకు పిలుపొచ్చింది అప్పారావు నుంచి విడివిడిగా.

* * *

వంగి వంగి దణ్ణాలు పెడుతూ ఛాంబర్‌లోకి ప్రవేశించాడు కళ్యాణ్. అతణ్ణి మందలించి అతడి భార్యకు బుద్ధి చెప్పుకోమని కటువుగా చెపుదామనుకున్న అప్పారావు — కళ్యాణ్ ఆంగికాభినయానికి అయిసైపోయి ఎంత ప్రయత్నించీ సీరియస్‌గా చూడలేకపోయాడతడి కళ్ళలోకి.

కళ్యాణ్ లాంటివాడికి, తన బాప్ మొహం కళకళ్ళాడక పోయినా ఆ మాత్రం ఎంకరేజింగ్‌గా ఉంటే చాలదూ?

"మీ దయవల్ల ఎప్పాయింట్‌మెంట్ అయిన నేను మీ ముందిలా నిలబడవలసి వస్తుందనెన్నడూ అనుకోలేదు సార్. మీతో చెప్పించుకోవలసి రావడానికి కారణం ఆ రాజేషే సార్.

అతడూ మీ దయవల్లే ఉద్యోగంలో చేరినా మీరంటే ఎంత మాత్రమూ గౌరవం లేదు సార్ అతడికి. నా దగ్గరెన్నోసార్లు మీ గురించి అగౌరవంగా మాట్లాడినా నేను సహించాను సార్. కానీ అతడి భార్య అరుణ — నిన్న నా మిసెస్‌తో మీరంటే లెక్కలేనట్టుగా మాట్లాడుతోంటే సహించలేక తమా వాలుగు మాటలన్న



## చిత్రహింస

"హింసకు, చిత్రహింసకు గల తేడా ఏమిటో చెప్పరా సన్నాసిబాబూ" అడిగాడు తెలుగు మాష్టారు.

"హింసంటే అందరూ పడే బాధండి, చిత్రహింస అంటే సినిమావాళ్ళు పడే బాధండి" చెప్పి కూర్చున్నాడు సన్నాసిబాబు.

—గడ్డం వెంకటేశ్వర్లు (ఒంగోలు)

మాట వాస్తవమే సార్.

కానీ అది కేవలం మీ మీద మా ఇద్దరికీ ఉన్న అచంచలమైన భక్తి విశ్వాసాలను వ్యక్తపరుచుకునేందుకే తప్ప, మరే ఉద్దేశ్యమూ ఆమెకు లేదు సార్…"

కళ్యాణ్ మాటలకు వాగస్వరం విన్న జాతి నాగులా తలూపాడు అప్పారావు.

* * *

"ఇదీసార్ జరిగింది. మీకు కులాభిమానముండడం వల్లనే మన కులం వాళ్ళ కెక్కువమందికి ఉద్యోగాలిప్పించారట సార్. మీరెప్పాయింట్ చేసిన మన కులం వాళ్ళందరూ మీరీ సంస్థనుంచి బయటకు వెళ్ళాక చిప్పలు చేత్తో పట్టుకొని హైదరాబాద్ రోడ్లమీద ముష్టెత్తుకోవడంలో బిజీ అయిపోతారట సార్.

మీ దయవల్ల ఉద్యోగం సంపాదించుకున్న ఆ మొగుడూ పెళ్ళాలిద్దరికీ మీరంటే ఇసుమంతైనా గౌరవం లేదని చెప్పడానికి నాకే ఎంతో సిగ్గుగా ఉంది సార్. చీడ పురుగుల్ని శైశవ దశలోనే కాలరాయడం ఉత్తమోత్తమమైన పద్ధతని మీకు చెప్పేందుకు నాకున్న అనుభవం చాలదు సార్." — అంటూ చేతులు నలుపు కుంటూ ఒక్కో అడుగే కొలిచి వెనక్కి నడుస్తూ ఆ ఛాంబర్‌లోంచి బయట పడ్డాడు రాజేష్.

* * *

ఓ అడవిలో ఇద్దరు బద్ధ శత్రువులు కలిసుండడం విశేషమేమీ కాదు. అవసరం వారినలా ఉండేలా చేస్తుంది.

అప్పారావా సంస్థ సింహాసనాన్నెక్కక ముందు మైనారిటీ వర్గంలా ఉన్న తెలుగువాళ్ళంతో కలిసిమెలిసి ఉండేవారు. ఇతర రాష్ట్రాల వారి డామినేషన్‌ను తట్టుకునేందుకు వారికది తప్పనిసరైంది.

కానీ అప్పారావా సంస్థ కొచ్చిన తరువాత, అతడి దయ వలన ఎక్కడ చూసినా పదహారణాల సోదరులు తారసపడేసరికి గొడవలు చోటు చేసుకున్నాయి వారందరి మధ్యా. తమ మధ్య తలెత్తిన స్పర్థలను సాధ్యమైనంత పటిష్టంగా మార్చుకుందుకు — జిల్లా ఫీలింగ్ లొక వైపూ, కుల జాడ్యాలు మరో వైపూ అవతరించాయి వారి మధ్య.

దాంతో సామ్రాజ్య విస్తరణ చేశాక విశ్రాంతి తీసుకుందామనుకున్న అప్పారావు ధ్యేయం — పురిట్లోనే సంధి కొట్టి, తన కులం వాళ్ళనతడు సపోర్ట్ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

కళ్యాణ్, రాజేష్ లిద్దరూ తన అమూల్యాభిప్రాయాలను అప్పారావు కతివినయంగా తెలియపరచిన తర్వాత, కాగల కార్యం కోసం మౌనంగా ఎదురుచూడలేదు.

రాజేష్ కులమూ, అప్పారావు కులమూ ఒకేటనే విషయాన్ని కళ్యాణ్ విస్మరించలేదు. అతడికి తెలుసు — తన కులం వాళ్ళ సంఖ్య ఆ ఆఫీసులో తక్కువేమీ కాదని, తన ప్రణాళిక కనుగుణంగా అప్పారావు తన మీద యాక్షన్ తీసుకోవడానికి ముందే తన వాళ్ళనుత్తేజపరిచాడు.

దాంతో ఎప్పుడూ బార్ మొహం చూడని వాళ్లు కూడా కళ్యాణ్ దయవల్ల ఎత్తిన బీరు సీసాను దించకుండా తాగడంలో తగినంత అనుభవం సంపాదించారు.

వాళ్లపనల్లా రోజూ బార్‌లోకి దూరడం, కళ్యాణ్ చెప్పే ఉపన్యాసాల్ని శ్రద్ధగా వినడం, అతడి ఉపన్యాసం పూర్తయ్యాక పీకలవరకూ తాగి ఆఖర్లో — 'అప్పారావ్ డౌన్ డౌన్, కులతత్వం నశించాలి! కళ్యాణ్ జిందాబాద్!' అని అరవడం.


ఆ బార్ ఓనర్‌కు మొదట్లో వీళ్లతరహా చికాకు తెప్పించినా, తన గల్లాపెట్టె అనుకున్నదానికంటే అతి వేగంగా నిండుతూండడంతో అతడూ అప్పుడప్పుడూ కేష్ బాక్స్‌లోకి చూసి తమకంతో అరిచేవాడు — 'అప్పారావ్ డౌన్ డౌన్!' అని, అప్పారావెవరో తనకు తెలియకపోయినా మనసులో మాత్రం — 'అప్పారావు వర్ధిల్లాలి!' అనుకునేవాడు, తన బిజినెస్‌కు పరోక్షంగా దోహదం చేస్తోన్న అతణ్ణే తలచుకొని.

కళ్యాణ్ తన ఉపన్యాసంలో అప్పారావుకున్న కులాభిమానం అంతా ఇంతా కాదని, మొగ్గ దశలోనే అతడి ఈ దురభిమానాన్ని త్రుంచి వేయకపోతే మనకు మనుగడ ఉండదని, కులాభిమానాన్ని పెంచి పోషించే అటువంటి వాళ్ల కులతత్వానికి బానిసలనీ, అటువంటి బానిసల చర్యలను ప్రతిఘటించకపోతే తాము బానిసలకు బానిసలమౌతామని గొంతెత్తి అరిచేవాడు.

అతడు పోయించే మందుకోసం అక్కడ చేరిన వాళ్ళంతా అప్పారావుకు స్వంత రాష్ట్రమంటే అభిమాన ముండడంవల్లనే తామంతా రిక్రూట్ కాబడ్డామనే విషయాన్ని మరిచి — అతడు కులతత్వానికి బానిసనే విషయాన్ని మాత్రం తీవ్రంగా గర్హించేవారు.

తనవాళ్ళను సంఘటిత పరచేందుకు కళ్యాణ్ డబ్బునుపయోగిస్తే— రాజేష్, అప్పారావనుగ్రహం సంపాదించేందుకు తన బుర్రకు పదును పెట్టాడు.

## చిట్కా వైద్యం



ప్రతి రోజూ రెండు రెబ్బల వెల్లుల్లిని వేడినీటితో తీసికొంటే... ఉబ్బస వ్యాధి మీకు దూరంగా ఉంటుంది.

మీరు నిద్రలేమి వ్యాధితో బాధపడుతున్నారా? కొతిమేర ఆకుల రసాన్ని పంచదార నీటిలో కలిపి పడుకునే ముందు తాగితే... హాయిగా నిద్రపడుతుంది.

ఒక చెంచా అల్లం రసం, తమలపాకుల రసానికి, రెండు చెంచాల తేనెను కలిపి, కొద్దిగా వేడిచేసి తాగండి. ఇది తీసికొన్న వెంటనే... ఓ అరగ్లాసు వేడినీళ్ళు తాగండి! ఎలాటి జలుబు అయినా తగ్గిపోతుంది.

జూపిటర్.

రోజా కళ్యాణ్ చేసే పనులన్నిటినీ యథాతథంగా కాకుండా మరి కాస్త మసాలా చేర్చి అప్పారావుకు వివరించి అతడి కటాక్ష వీక్షణాలను తమ మీద ప్రసరింపజేసుకునేవాడు.

ఓ రోజు కళ్యాణ్ వర్గం కేరింతలు కొడుతూ బార్‌లో ఉన్న సమయంలో అప్పారావును అదే దారిన తీసుకువెళ్ళాడు రాజేష్. సరిగ్గా వారిద్దరూ ఆ బార్ పరిసరాలకు చేరుకునే సమయానికి అంతా ముక్తకంఠంతో 'అప్పారావు డౌన్ డౌన్' అని అరుస్తున్నారు.

దాంతో గత కొద్ది నెలలుగా చెవిపోటుతో బాధపడుతున్న అప్పారావుకు, చెవి తుప్పు వదిలిపోయి గుండె భగభగ మండడం ప్రారంభించింది.

ప్రళయరుద్రుడిలా ఉన్న అప్పారావుకంత దగ్గరగా నడవడం మంచిది కాదనిపించి — కొంచెం దూరంగా జరిగి నడవడం ప్రారంభించాడు రాజేష్.

* * *

కళ్యాణ్‌నీ, అతని భార్యనూ సస్పెండ్ చేశారనే వార్త మర్నాడు కార్చిచ్చులా వ్యాపించడంతో — అతని వర్గం వాళ్ళారోజు మందు కొట్టకుండానే బాహాటంగా 'అప్పారావు అరాచకం నశించాలి!' అని అరిచారు.

గత కొద్ది రోజులుగా తెలుగువాళ్ల మధ్య కోల్డ్ వార్ జరుగుతోందనే విషయం ఆ సంస్థలో పనిచేసే ఇతర రాష్ట్రాల వాళ్లకు తెలిసినా వాళ్ళు తొందరపడలేదు.

కానీ ఆ రోజు నినాదాల కర్ణపుటాలు కూడా బద్దలయ్యేలా తెలుగువాళ్లలో కొందరిలా అరవడంతో నిద్రపోతున్న వాళ్లందరూ కర్తవ్యోన్ముఖులయ్యారు.

చీమలన్నీ ఏకమైతే పామును చుట్టుముట్టి చంపడం ఎంతసేపు? అప్పారావు సింహాసనం కదలడం ప్రారంభించింది.

అయినా అతడి వల్ల ఉద్యోగం సంపాదించుకున్నవాళ్ళలో అతడి కులం వాళ్ళు తప్ప ఎవరూ అతడికి సహాయంగా ముందుకు రాలేదు.

వాళ్ళు కూడా 'అప్పారావక్కణ్ణించి కదలడం తథ్యం' అనే పుకారు విన్నాక తమ తోలు తాము కాపాడుకోవడంలో మునిగిపోయారు.

తత్ఫలితంగా ఆంధ్రదేశానికి దూరంగా తెలుగువాడి గాలి కూడా తగలని చోట పదేళ్ళనుంచి నష్టంతో నడుస్తున్న ఒకానొక సంస్థకు బదిలీ అయ్యిందతడికి.

అప్పారావు స్థానంలో వచ్చిన ఆంధ్రేతరుణ్ణి రిలీవ్ చేశాక తెలుగువాళ్ళంతా కలిసి కళ్యాణ్‌ను అతని భార్యనూ తిరిగి ఉద్యోగంలో చేర్పించడానికి నడుంకట్టారు.

వారినందరినీ మగవాళ్ల తరఫున రాజేష్, ఆడవాళ్ళ తరఫున అరుణా లీడ్ చేశారు.

అనతికాలంలోనే తెలుగువాళ్లంతా ఒకటయ్యారు. అప్పారావుకు ట్రాన్స్‌ఫర్ వచ్చి మూడు నెలలైంది.

ఇప్పుడు రాజేష్, కళ్యాణ్‌లు ఫామిలీ ఫ్రెండ్స్!

బహుశః వారి మధ్య స్నేహం — మరో సుబ్బారావు సంస్థ కథనాయకుడిగా వచ్చేంతవరకూ చెక్కుచెదరకపోవచ్చు. ✤